# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికాప్రకటన-1 తేది: 16.08.2015

**జకార్తాలో జరిగిన వరల్డ్ బాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలో ప్రముఖ షట్లర్ సైనా నెహ్వాల్ రజత పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి శ్రీ కే. చంద్రశేఖర్ రావు ఆనందం వ్యక్తం చేసారు. సైనాకు శుభాకాంక్షలు తెలుపుతూ ముఖ్యమంత్రి సందేశం పంపారు. టోర్నీ మొత్తం నిలకడగా రాణించిన సైనా చైనా, ఇండోనేషియాల వంటి దేశాలకు చెందిన అగ్రశ్రేణి క్రీడాకారిణులను సమర్ధంగా ఎదుర్కొన్నదని, ఫైనల్లో స్పెయిన్ షట్లర్ ప్రపంచ నెంబర్ వన్ కరోలినా మారిస్ కు గట్టి పోటీనిచ్చిందని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఇప్పటివరకు భారత బాడ్మింటన్ క్రీడాకారులెవరూ సాధించని ఘనత సైనా సాధించిందని అభినందించారు. ఈ పతకంతో చరిత్ర లిఖించిన సైనాతో పాటూ హైదరాబాదు అమ్మాయిలు స్థిరంగా విజయాలు సాదిస్తుండటం పట్ల తెలంగాణ గర్వపడుతున్నదని సిఎం అన్నారు. ఇటువంటి ప్రదర్శనలు అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందడుగు వేయడంలో దోహదపడతాయని చెప్పారు.**